జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 22-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 289 పేజీలు: 4 వెల : రూ.7

## ఫారడేలో.. బాల్యం బందీ!



* కోచింగ్ సెంటర్ ను మూసివేయాల్సిందే * మానవ హక్కుల సంఘాల డిమాండ్ * సైనిక్ శిక్షణ ముసుగులో హింస * హక్కుల ఉల్లంఘన * బాల్యంపై పడగ పోక్సో చట్టం పరిధిలోకి

**శ్రీకాకుళం, మార్చి 21(వార్త):** శ్రీకాకుళం నగరంలోని జీటీ రోడ్డు, జేకే సందులో ఉన్న ఫారడే సైనిక్ అకాడమీలో చిన్నారుల బాల్యం బందీగా మారింది. దీనిపై జాతీయ 'వార్త'లో వచ్చిన కథనం నగరంలో కలకలం రేకెత్తించింది. కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల శిక్షణ పేరుతో విద్యార్థులను ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్బంధించి, నిరంతరాయంగా శిక్షణ ఇస్తున్న వైనాన్ని అధికారులు తెలుసుకొని ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ అకాడమీలో 6, 9 తరగతుల ప్రవేశ పరీక్షల కోసం 80 మంది విద్యార్థులకు నిరంతర శిక్షణ ఇస్తూ ఆదివారం, అర్ధరాత్రి అనే తేడా లేకుండా విద్యార్థులకు చిత్రహింసలకు గురి చేస్తూ ఏడాదికి రూ.60 వేలు ఫీజు వసూలు చేస్తున్న విషయమై దర్యాప్తునకు ఆదేశించాలనే ప్రజా సంఘాల కోరుతున్నాయి.


# ఇదేమి శిక్షణ?
FARADAY SAINIK ACADEMY
R.M.S. RIMC, SAINIK, NAVODAYA
Ph. 8520966276, 9440287043

* ఫారడే అకాడమీలో చిన్నారుల బాల్యం బందీ
* సైనిక్ స్కూల్ శిక్షణ పేరుతో విద్యార్థుల బందీ జీవితం
* సీటు వచ్చే వరకు శిక్షణ పేరుతో హింస
* మానసిక ఒత్తిడికి గురవుతున్న చిన్నారులు
* బాల హక్కుల ఉల్లంఘన
* బాలల భవిష్యత్తు ప్రశ్నార్థకం

సీటు వచ్చేంతవరకు శిక్షణ పేరుతో హింస

బాలల హక్కుల ఉల్లంఘన..

తక్షణ చర్యలకు బాలల హక్కుల సంఘాల డిమాండ్

### శిక్షణ పేరుతో హింస..

విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకుండా, రోజంతా కోచింగ్ సెంటర్లోనే గడుపుతున్నారు. విద్యార్థులకు సరైన విశ్రాంతి, ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు లేవు. నిరంతర నిఘా, దండనల వల్ల పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. 4, 5, 6 తరగతుల విద్యార్థులకు కూడా 3 సంవత్సరాల పాటు కోచింగ్ ఇస్తున్నారు. సీటు వచ్చేంతవరకు శిక్షణ పేరుతో హింసిస్తున్నారు. పిల్లల అందమైన బాల్యాన్ని నాశనం చేస్తున్నారు. విద్యార్థులు తమ చిన్ననాటి ఆనందాలను, స్వేచ్ఛను కోల్పోయి, కేవలం పుస్తకాలకే పరిమితమవుతున్నారు. ఇది వారి మానసిక, శారీరక ఎదుగుదలను తీవ్రంగా దెబ్బతీస్తోంది.



### హక్కుల ఉల్లంఘన..

ఈ కోచింగ్ సెంటర్లో సరైన మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేవు. పరిమిత స్థలంలో 80 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులకు వారి తరగతి పాఠాలపై అవగాహన ఉండడం లేదు. కేవలం బట్టీ పట్టడం, మెథడాలజీ ప్రశ్నలు ప్రాక్టీస్ చేయించడంపైనే దృష్టి సారిస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం, విద్యార్థులకు ఇష్టమైన రీతిలో చదువుకునే అవకాశం కల్పించాలి. కానీ, ఫారడే అకాడమీలో అది జరగడం లేదు.

### బాలల హక్కుల సంఘాల డిమాండ్..

ఫారడే అకాడమీని వెంటనే మూసివేయాలని బాలల హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇది నైతిక విలువలకు విరుద్ధమని, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కోచింగ్ సెంటర్పై విచారణ జరిపించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సైనిక్ స్కూల్ ప్రవేశాలకు శిక్షణ ఇచ్చే సంస్థ వివరాలు కూడా బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని, విద్యాశాఖ అధికారులు, బాలల హక్కుల సంఘాలు వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### చట్టపరమైన చిక్కులు..

ఫారడే అకాడమీలో జరుగుతున్న ఈ చర్యలు బాలల హక్కుల చట్టం, 2005 మరియు బాలల న్యాయ (సంరక్షణ, రక్షణ) చట్టం, 2015లను ఉల్లంఘిస్తున్నాయి. ఈ చట్టాల ప్రకారం, పిల్లలకు విద్య, సంరక్షణ మరియు రక్షణ హక్కులు ఉన్నాయి. వారిని శారీరకంగా లేదా మానసికంగా హింసించడం చట్టరీత్యా నేరం.


### పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యత..

పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో), 2012 ప్రకారం, పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడం చాలా ముఖ్యం. ఫారడే అకాడమీలో పిల్లలను బందీలుగా ఉంచడం వారిని మానసికంగా హింసించడం కూడా ఈ చట్టం పరిధిలోకి వస్తుంది.

### ప్రజల ఆందోళన..

ఈ సంఘటనపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల హక్కులను కాపాడాలని, ఇలాంటి కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఈ మందులోడు.. మహా ముదురు



* యూనియన్ పేరు చెప్పి.. బాగానే కూడబెట్టాడు * తనకు మద్దతుగా పలు మెడికల్ షాపుల నుంచి సంతకాల సేకరణ * 'వార్త' కథనంపై మెడికల్ షాపులు, డ్రగ్ కంట్రోల్ అధికారుల్లో కలకలం

**శ్రీకాకుళం క్రైం, మార్చి 21 (వార్త):** 'మందులోడా.. ఓ మాయలోడా' కథనం పలాస డివిజన్‌లోని మెడికల్ షాపులతో పాటు యూనియన్‌లోనూ చర్చనీయాంశమైంది. డ్రగ్ కంట్రోల్ అధికారులు, సిబ్బందిలో కలకలం సృష్టించింది. ఈ మందులోడు.. మహా ముదురు అని, యూనియన్ పేరు చెప్పి మెడికల్ షాపుల నుంచి నెలవారీ కలెక్షన్లు చేస్తూ పబ్బం గడుపుతున్నాడని పలువురు మెడికల్ షాపుల నిర్వాహకులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఇరవై ఏళ్లుగా యూనియన్ ముసుగులో దందాలకు పాల్పడుతున్నాడని, అడిగేవారు లేక చెలరేగిపోతున్నాడని కొందరు పేర్కొంటున్నారు. పలాస కాశీబుగ్గ జంట పట్టణంలో పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టుకున్నాడు. 'జాతీయ వార్త'తో పాటు మరికొన్ని పత్రికల్లో కథనాలు రావడంతో తన గుట్టురట్టు కాకుండా మెడికల్ షాపుల నుంచి మద్దతుగా సంతకాల సేకరణ చేస్తున్నాడని తెలిసింది. మున్ముందు తనపై కథనాలు రాకుండా చూడాలని తనకు తెలిసిన మీడియా ప్రతినిధులను కోరినట్టు సమాచారం. అలాగే శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని యూనియన్‌తో సైతం సంప్రదింపులు చేసినట్టు తెలిసింది. మరోవైపు డ్రగ్ కంట్రోల్ శాఖకు చెందిన కొందరు అధికారులు, సిబ్బంది ఈ వ్యవహారం తమ మెడకు చుట్టుకోకుండా జాగ్రత్తలు పడుతున్నారు.

**(పలాస డివిజన్‌లో మెడికల్ షాపుల నుంచి నెలవారీ ఎంతెంత వసూలు చేస్తున్నాడు, ఎవరెవరికి ఇస్తున్నాడు.. తదితర వివరాలతో త్వరలో జాతీయ వార్తలో మరో కథనం)**

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం



## రుణాలకు 22లోగా బ్రాహ్మణులు దరఖాస్తు చేసుకోవాలి

**మందస, మార్చి 21(వార్త):** కూటమి ప్రభుత్వంలో బ్రాహ్మణులకు ఇస్తున్న 50 శాతం సబ్సిడీ రుణాలకు ఈ నెల 22వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఒడియా రాష్ట్ర బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివాజీ పాణిగ్రాహి కోరారు. మందస పట్టణంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రాష్ట్ర ఒడియా బ్రాహ్మణ సంఘం మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో బ్రాహ్మణులకు 50 శాతం సబ్సిడీతో రుణాలను అందజేస్తోందని, ప్రతీ ఒక్క బ్రాహ్మణుడు వినియోగించుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు. %ూూాదీవీమీ% ద్వారా ఆన్లైన్లో ఈ రుణం కోసం అప్లై చేయాలని, చివరి తేదీ 22 మార్చి 2025 అని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ పాణిగ్రాహి, మందస సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ప్రోత్సహించాలి

**-జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు**



**శ్రీకాకుళం, మార్చి 21(వార్త):** దివ్యాంగులలో సృజనాత్మకత వెలికి తీసి వారిని ప్రోత్సహించాలి, వారు ఎందులోనూ తీసిపోరని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతీ నెల మూడవ శుక్రవారం స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మార్చి 21న శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగుల నుంచి జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రాజ్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ కవితతో కలసి వినతులు స్వీకరించారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అందుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి, దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా నిలిచి, ప్రభుత్వ పరంగా చేయూత నివ్వడం జరుగుతుందని, ప్రతీ నెల మూడవ శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ (స్వాభిమాన్) వినతుల స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరన్నారు. దివ్యాంగుల పట్ల సానుభూతి, దయ చూపాల్సిన అవసరం లేదన్నారు. వారిలోని సృజనాత్మకత వెలికి తీసి ప్రోత్సహం అందించడం ముఖ్యం అని కలెక్టరు స్పష్టం చేశారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ శ్రీకాకుళం కార్యాలయ అధికారులు, సిబ్బంది దరఖాస్తు అందజేయడానికి వచ్చిన దివ్యాంగులకు రండి కూర్చోండి అని వాళ్లకు కూర్చోబెట్టి త్రాగడానికి మంచి నీళ్లు, టీ, స్నేక్స్ అందజేసారు. స్వాభిమాన్ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారిణి సుధా, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికుమార్, జిల్లా నలుమూలల నుంచి పలువురు దివ్యాంగులు, బధిరులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి లక్ష్మీనారాయణ నిజాయితీ

**-దొరికిన ఐఫోన్ అందజేత -అభినందించిన ఎస్బీఐ క్యాషియర్, ఉపాధ్యాయులు**



**మందస, మార్చి 21(వార్త):** మందస మండలంలోని పొత్తంగి-సిరిపురం(పీఎస్ పురం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి వంజరాపు లక్ష్మీనారాయణకు బెల్లుపటియా గెడ్డ వద్ద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిరిపురంలో పనిచేస్తున్న క్యాషియర్ శ్రీహరి ఐఫోన్ దొరికింది. విద్యార్థి లక్ష్మీనారాయణ నిజాయితీ వ్యవహరించి, ఫోన్ ను ఉపాధ్యాయులకు అందజేశాడు. ఫోన్ క్యాషియర్ గా గుర్తించి, ఉపాధ్యాయులు ఆయనకు సమాచారం అందించారు. పాఠశాలలో ప్రార్థనా సమయంలో క్యాషియర్ పాఠశాల సిబ్బంది సమక్షంలో ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్బీఐ క్యాషియర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలను బోధిస్తున్నందుకు ఉపాధ్యాయులను కొనియాడారు. విద్యార్థికి లక్ష్మీనారాయణ మరింత స్ఫూర్తి నింపేలా చేతి గడియారాన్ని, చిరుకానుకను క్యాషియర్ అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు స్ఫూర్తిని నింపేలా భవిష్యత్తులో కూడా ఇటువంటి నైతిక విలువలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, తద్వారా జీవితంలో ఉన్నత స్థానం పొందడంతో పాటు మంచి విలువలు కలిగిన వ్యక్తిగా పరిణితి చెందుతారని తెలిపారు. అనంతరం విద్యార్థి లక్ష్మీనారాయణను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో జగన్నాథం, సింహాచలపతి, వైకుంఠ రావు, నారాయణరావు, ఢిల్లీరావు, శశి, బాబురావు, తనుజ, మోహనరావు, మురళీమోహన్, కామేశ్వరరావు, రమణారావు, ఈశ్వరరావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పలాస-కాశీబుగ్గ ప్రజలకు ఉద్దానం ప్రాజెక్ట్ నీరు



**పలాస, మార్చి 21(వార్త):** ఎంతో కాలంగా పలాస మున్సిపాలిటీ ప్రజలు తాగు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు కు తాగు నీరు అందించేందుకు వీలుగా ఉద్దానం తాగు నీరు అందించేందుకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సహాయం తో తొందర్లో తాగు నీరు అందించ నున్నట్టు పలాస మున్సిపాలిటీ కమీషనర్ ఎన్ రామారవు తెలిపారు. భగీరథ ప్రయత్నాలలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ప్రతిపాదిత ఉద్దానం ప్రాజెక్ట్ నుండి, త్వరలో ప్రారంభించబోయే మంచినీటి సరఫరా ప్రాజెక్ట్ పనుల నేపథ్యంలో, ఉద్దానం ఓల్డ్ వాటర్ ప్రాజెక్ట్ ట్రయిల్ రన్ వేసే ప్రయత్నంలో భాగంగా, ఆర్ డబ్ల్యూ ఎస్ వారు గతంలో వేసిన పైప్ లైన్లను, మునిసిపల్ ఇంజనీరింగ్ టీం తో, 4వ వార్డు, అక్కుపల్లి జంక్షన్ లో సర్వే చేయడమైనదని తెలిపారు. ఇంకనూ అక్కుపల్లి జంక్షన్ నుంచి ఆర్డబ్ల్యూఎస్ ఆఫీసు దగ్గర ఉన్న ఇ ఎల్. ఎస్ ఆర్ ఓవర్ హెడ్ ట్యాంకుల వరకు సుమారు ఒక కిలోమీటర్ పొడవు గల పైప్ లైన్ వేయుటకు గాను రూ. 63.50 లక్షలు రూపాయల అంచనాలతో వారం రోజుల వ్యవధిగల షార్ట్ టెండర్లను శుక్రవారం పిలవడం జరిగిందని తెలిపారు. టెండర్లు ఖరారైన వెంటనే పైపులైను పని పూర్తి చేసి, పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష ఆదేశాల ప్రకారము పలాస కాశీబుగ్గ పట్టణ ప్రజలకు నిరంతరం త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ నడిపేన రామారావు ప్రకటనలో తెలియజేశారు.

# పలాస కిడ్నీ ఆసుపత్రిలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, మార్చి 21(వార్త):** పలాసలోని కిడ్నీ పరిశోధనా కేంద్రం/ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వివిధ విభాగాలలో ఒక సంవత్సరం పాటు తాత్కాలిక ప్రాతిపదికన అవుట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, ఈ మేరకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశామని ఆసుపత్రి అదనపు డైరెక్టర్ అల్లు పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఖాళీల వివరాలు:**

-రిసెప్షన్ కమ్ రిజిస్ట్రేషన్ క్లర్క్: 1 పోస్ట్, జీతం నెలకు రూ. 18,500. ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి.

-డయాలసిస్ టెక్నీషియన్: 6 పోస్టులు, జీతం నెలకు రూ.32,670. డయాలసిస్ టెక్నీషియన్ కోర్సులో డిప్లొమా, ఏపీపీఎంబి/ఏపీఏహెచ్పిపి కౌన్సిల్లో నమోదు చేసుకోవాలి.

- సి ఆర్మ్ టెక్నీషియన్: 2 పోస్టులు, జీతం నెలకు రూ. 32,670. గుర్తింపు పొందిన సంస్థ నుండి డిఎంఐటి కోర్సు చేసి ఉండాలి. ఏపీపీఎంబి/ఏపీఏహెచ్పిపి కౌన్సిల్లో నమోదు చేసుకోవాలి.

-జనరల్ డ్యూటీ అటెండెంట్స్: 3 పోస్టులు, జీతం నెలకు రూ. 15,000. దీనికి 10వ తరగతి అర్హత కలిగి ఉండాలి.

- సెక్యూరిటీ గార్డ్: 1 పోస్ట్, జీతం నెలకు రూ. 15,000. దీనికి కూడా 10వ తరగతి అర్హత కలిగి ఉండాలి.

దరఖాస్తులను అదనపు డైరెక్టర్, సూపరింటెండెంట్ కార్యాలయం, కిడ్నీ పరిశోధనా కేంద్రం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, పలాసకు ఏప్రిల్ ఆరవ తేదీ లోపు సమర్పించాలి.

మరిన్ని వివరాలకు ఆసుపత్రి అదనపు డైరెక్టర్, సూపరింటెండెంట్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఆశ వర్కర్ వెలిపై డీఐఓ విచారణ

**సంతబొమ్మాళి, మార్చి 21(వార్త):** లక్కీవలస పంచాయతీ గెద్దలపాడు గ్రామం లో జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డిఐఓ డాక్టర్ రామదాస్ శుక్రవారం విచారణ చేపట్టారు. ఆశా వర్కర్గా కొనసాగాలంటే గ్రామ పెద్దలు అడిగినంత డబ్బులు ఇవ్వకపోవడంతో రాజీనామా చేయాలని కోరగా దానికి తిరస్కరించి నందుకు తనను వెలివేసినట్లు ఆశా వర్కర్ ఎన్ .చంద్రమ్మ విచారణ అధికారికి తెలియజేశారు. గ్రామంలో ఆశా వర్కర్ సరిగా మందులు ఇవ్వడం లేదని, ఆ స్థానంలో వేరొకరిని నియమించాలని గ్రామ పెద్దలు విచారణ అధికారులకు తెలియజేశారు. ఇరువురు స్టేట్మెంట్లను రికార్డ్ చేసి డిఎం అండ్ హెచ్ ఓ, జిల్లా కలెక్టర్కు నివేదిక అందజేయడం జరుగుతుందని, తదుపరి ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని డిఐఓ డాక్టర్ రామదాసు తెలిపారు.

## నేడు వాసుదేవునికి ప్రత్యేక అభిషేకాలు



**మందస, మార్చి 21(వార్త):** మందస పట్టణంలో వేంచేసిన శ్రీవాసుదేవ పెరుమాళునికి ఈ నెల 22న(శనివారం) ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నట్టు శ్రీవాసుదేవ సేవా సమితి సభ్యులు చెప్పారు. అదేవిధంగా స్వామివారికి ప్రత్యేక పూజలు కూడా జరగనున్నాయని తెలిపారు. భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ,ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## పెన్షనర్ల సంక్షేమమే ప్రథమ కర్తవ్యం

**బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ మర్రి నాయుడు**




**శ్రీకాకుళం, మార్చి 21(వార్త):** పెన్షనర్ల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ మర్రి నాయుడు అన్నారు. పెన్షనర్లకు సేవ చేయడమే తమ ప్రథమ కర్తవ్యం అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సర్కిల్లోని డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డి.ఓ.టి)/భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బి.ఎస్.ఎన్.ఎల్) పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ (సి.సి.ఎ), ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కార్యాలయం శుక్రవారం హోటల్ విజేత ఇన్లో త్రైమాసిక పెన్షన్ అదాలత్ను నిర్వహించింది. భారీ సంఖ్యలో పెన్షనర్లు అదాలత్కు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకున్నారు. శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని బి.ఎస్.ఎన్.ఎల్ / డి.ఓ.టి పెన్షనర్ల ప్రయోజనం కోసం వేదిక వద్ద డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ను నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. కార్యక్రమంలో సి.సి.ఎ, ఎ.పి. సర్కిల్ ఎస్. తారాచంద్ పెన్షన్ అదాలత్కు అధ్యక్షత వహించారు. అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ (ఎ.ఎ.ఓ) బి. తిరుమలేసు బాబు, సీనియర్ అకౌంటెంట్, నారాయణ మూర్తి, రామకృష్ణ, అరిందమ్ మన్నా, తదితర అధికారులు, స్థానిక పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎం.తోటూరులో చలివేంద్రం ఏర్పాటు

**ఇచ్ఛాపురం, మార్చి 21(వార్త):** మండపల్లి ఎంపీటీసీ కాళ్ల గోపి తల్లి దివంగత కాళ్ల సీతమ్మ జ్ఞాపకార్ధంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రామారావు ప్రారంభించారు., ఈ కార్యక్రమంలో మండపల్లి -1 ఎంపీటీసీ లక్ష్మి బెహరా, కరగాన కృష్ణ, గరికపాటి చరణ్ రావు, తరిణి బెహరా,సన్న రౌలో తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పత్తి వ్యాపారి నాగిరెడ్డి ఆత్మహత్య

**భామిని, మార్చి 21(వార్త):** భామిని, కొత్తూరు మండలాల్లో పత్తి సాగు, వ్యాపారం చేస్తూ అందరితో కలివిడిగా ఉన్న కాసు నాగిరెడ్డి (60) మంగళవారం తన సొంత జిల్లా గుంటూరు లోని పత్తిపాడు మండలంలోని పాతమల్లయ్య పాలెం సమీపంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తనకు రావలసిన బకాయిలు పత్తి పరిశ్రమ యాజమాన్యం ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఐదోమైళ్ళు పత్తి పరిశ్రమ సమీపంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు నాగిరెడ్డి జేబులో దొరికిన సూసైడ్ లెటర్లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే భామిని, కొత్తూరు మండల రైతుల నుంచి లక్షల రూపాయల పత్తిని కొనుగోలు చేసిన నాగిరెడ్డి ఒక్కసారిగా ఆత్మహత్యకు పాల్పడంతో స్థానిక పత్తి రైతులు ఏం చేయాలో తెలియక లబోదిబోమంటున్నారు.





## శ్రీకాకుళం శివారుల్లో డ్రోన్ నిఘా

**శ్రీకాకుళం, మార్చి 21(వార్త):** శుక్రవారం శ్రీకాకుళం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తపేట డచ్ బంగ్లా, వాంబే కోలని, గుడి వీధి, పొన్నాడ వంతెన తదితర నాగావళి నది పరివాహక ప్రాంతాలు, పట్టణ చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం , గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్, పేకాట , జూదం తడితర నేరాలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. పాడుపడిపోయిన బంగ్లాలు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వంటి వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఈవ్ టీజింగ్, ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది.

## టీడీపీ సీనియర్ నేత చమల్ల శంకరరావు మృతి



**మందస, మార్చి 21(వార్త):** మందస మండలంలోని కుంటికోట పంచాయతీ కొత్తకమలాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చమల్ల శంకరరావు అనారోగ్యంతో మరణించారు. ఆయనకు భార్య మహాలక్ష్మి, కుమారుడు భాగ్య రాజ్ ఉన్నారు. ఇటీవల శంకరరావును మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ పార్టీ నాయకులతో కలిసి, పరామర్శించారు. శంకరరావు మృతి పట్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, పార్టీ నాయకులు గున్న రామారావు, సీపాన మోహనరావు, పులారి జయకృష్ణ, గౌనప రాజు, భావన భైరాగి, పుల్లట భాస్కరరావు తదితరులు సంతాపం తెలిపారు. సర్ధార్ గౌతు లచ్చన్న శిష్యునిగా, గౌతు శ్యామసుందర శివాజీ కార్యకర్తగా పార్టీకి ఎన్నో మంచి సేవలను శంకరరావు అందించారని, ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## రహదారిలో నాణ్యతా ప్రమాణాల తనిఖీ



**మెళియాపుట్టి మార్చి 21(వార్త):** మండలంలో ఐటీడీఏ పరిధిలో నిర్మాణం చేపడుతున్న వివిధ రహదారి పనులకు సంబంధించి నాణ్యత ప్రమాణాల అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఐటీడీఏ ద్వారా మండలంలో వివిధ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించే నిమిత్తం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేపడుతున్న రహదారుల నిర్మాణములలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని ఫిర్యాదులు అందడంతో క్వాలిటీ కంట్రోల్ ఇఇ హరికృష్ణ నేతృత్వంలో శుక్రవారం నాడు మండలంలో గల నేలబొంతు, కుడ్డబ, మామిడిగుడ్డి తదితర రహదారుల పనులలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులతో పాటు స్థానిక డిఈ సిమ్మన్న, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మండల సమావేశంలో షాడో సర్పంచ్

**ఇచ్ఛాపురం, మార్చి 21(వార్త):** ఇచ్ఛాపురం మండల సర్వ సభ్య సాధారణ సమావేశంలో షాడో సర్పంచ్ పాల్గొన్నారు. కీర్తి పురం సర్పంచ్ వలపల రంజిత కి బదులుగా ఆమె భర్త రేషన్ డీలర్ వలపల వెంకట రమణ పాల్గొన్నారు. అంతే కాదు మినిట్ బుక్ లో సంతకం కూడా చేసారు.ఎంపీడీఓ, ఇతర అధికారులు అందరూ ఉన్నప్పటికీ ఎవరూ అడ్డు చెప్పలేదు. చట్ట సభల్లో, స్థానిక సంస్థలు లో మహిళ లకు ఇస్తున్న రిజర్వేషన్లు ఇలా దుర్వినియోగం అవుతున్నాయి.



## కోడి రామ్మూర్తి స్టేడియం పనులు వేగవంతం చేయండి

**-శాప్ ఎండీ గిరీష్‌ని కోరిన ఎమ్మెల్యే శంకర్**



**శ్రీకాకుళం, మార్చి 21(వార్త):** జిల్లాకి తలమానికంగా నిలిచిన కోడి రామ్మూర్తి స్టేడియం పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వంలో ఈ స్టేడియం పై శ్రద్ధ కనబరచ పోవడం పనులు జరగలేదని, పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీఎంఐడీసీ మరియు శాప్ మేనేజింగ్ డైరెక్టర్ గిరీష్‌ని కలిసి శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ వివరించారు. అంతేకాకుండా శ్రీకాకుళం రూరల్ మండలం సింగుపురం లో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ రోనంకి కూర్మనాథ్ గారిని కలిసి నియోజకవర్గ సమస్యలు వివరించారు. పిజీ పేట, కళింగపట్నం, నాగావళి నది పరివాప్రాంతంలో కరకట్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయమని ప్రపోజల్ ఇచ్చారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో సమస్యలు తక్షణ పరిష్కార మార్గానికి, అనుకూలంగా ఆ శాఖలకు సంబంధించిన మేనేజింగ్ డైరెక్టర్లను కలవడం జరిగిందని, వారందరూ సానుకూలంగా స్పందించారని, నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేసేందుకు సహకరించాలని కోరామని తెలిపారు.

## లైంగిక నేరాలపై పిల్లలు అప్రమత్తంగా ఉండాలి



**టెక్కలి, మార్చి 21(వార్త):** లైంగిక నేరాల పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలని టెక్కలి ఫుల్ అడిషనల్ చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె. శ్రీనివాసరావు సూచించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారి ఆదేశానుసారం శుక్రవారం టెక్కలి మండలంలోని బన్నువాడ గ్రామంలో గ్రామస్తులుతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ పిల్లలపై లైంగిక నేరాలుకు పాల్పడుట చట్టరీత్యా నేరమని, అలా పాల్పడిన వారికి చట్ట ప్రకారం కఠినమైన శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లలు పై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవడం కోసం, వారిపై జరిగే లైంగిక వేధింపుల నుండి రక్షణ కోసం ప్రభుత్వం పోక్సో చట్టాన్ని రూపొందించిందని , వికృత చేష్టలతో పిల్లలు జీవించే హక్కును హరించిన వారికి ఈ చట్టం కఠినంగా శిక్షిస్తుందని అలాగే శారీరకంగా మరియు మానసికంగా పిల్లలను వేధిస్తే నిందితులపై కేసు నమోదు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకుంటారన్నారు.

సదస్సులో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు డి.వి.వివేకానంద, ప్యానెల్ న్యాయవాదులు పి.మధుబాబు, ఎల్.బాలకృష్ణ, న్యాయవాది పి.ఆనందరావు, టెక్కలి టౌన్ ఎస్ఐ కె.రాము, గ్రామ సర్పంచ్ పోలాకి మోహనరావు, ఎం.పి.టి.సి. ఫల్గుణ రావు, నీటి సంఘం అధ్యక్షులు సనపల మురళీధర్, పారా లీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మాయం.. ప్రజలకు శాపం..!

**-భూబాగోతంలో ఇరుక్కున్న డబ్బాల చెరువు**

**-ఆ చెరువు కొల్లకోట వంశీయులదే**

**-స్థానిక పురోహితుల స్పష్టీకరణ**

**పలాస, మార్చి 21(వార్త):** పలాస తహశీల్దార్ కార్యాలయం రోడ్డు లో పాత కోర్టు ఎదురుగా ఉన్న డబ్బాల చెరువు ను గ్రావెతో కప్పేయడం పై స్థానికులు మండిపడుతున్నారు.కొల్లకోట వంశానికి చెందిన నారీ మాత స్వయంగా కొనుగోలు చేసిన భూమిలో బందగా ( చెరువు) తవ్వించి పేదలకు అంకితం చేసేసింది. తులసి మొక్కను నాటి నిత్యం తులసమ్మకు ఆ మహిళ పూజలు చేసేది.కాల క్రమేణా చెరువు గా రూపాంతరం చెందడంతోఉదయపురం, పురుషోత్తపురం, శాసనాం గ్రామ ప్రజలు తాగునీటి వనరుగా వాడుకోవడం, పశువుల దాహార్తిని తీర్చేందుకు ఉపయోగించడం వలన డబ్బాలచెరువుగా ప్రాచుర్యం పొందింది.కొల్లకోట వంశీయుల నుంచి చ చెరువు ను రిజిస్ట్రేషన్ చేసుకున్న బల్లి వాసుదేవు నాయుడు రెవెన్యూ రికార్డుల్లో భూమిగా నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ చెరువును మూడు దశాబ్దాలుగా ముట్టు కోవడానికి సాహసించని వారంతా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిరాయతీ భూమిగా తెరపైకి తీసుకొచ్చిన రియల్ మాఫియా రాత్రి వేళల్లో గ్రావెల్ తో కప్పేశారు. ఓ తొమ్మిది మంది రియల్ మాఫియా గ్యాంగ్ వెంచర్ వేసి విక్రయించేందుకు సిద్ధం చేశారు. రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకుని నాలా పన్ను సైతం కట్టేశారని తెలుస్తోంది. రియల్ మాఫియా వెంచర్ పేరిట డబ్బాల చెరువును చెరబట్టారు. ఏకంగా రూ. 50 కోట్లు కు విక్రయించేందుకు చకచకా పనులు ప్రారంభించి గ్రావెల్ వేసి చెరువు కప్పేశారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులు ప్రకారం ప్రభుత్వ , ప్రైవేటు చెరువులను కప్పేయడానికి నిబంధనలు లేనప్పటికీ యథేచ్ఛగా గ్రావెల్ తో కప్పేసి వెంచర్ వేశారు. చెరువును మట్టితో కప్పేయవచ్చా అని రెవెన్యూ అధికారులను , ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించినా ? చెరువు...జిరాయతీ అంటూ దాట వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమార్కుల చెరబట్టిన చెరువును యథాతథంగా చేసి తాగునీటి డబ్బాల చెరువుగా కొనసాగించాలని పలాస పట్టణ ప్రజలు కోరుతున్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మండవకురిటిలో చోరీ

**సంతకవిటి, మార్చి 21(వార్త):** తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడిన సంఘటన మండలంలోని మండవకురిటి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులంతా బంధువుల ఇంటికి వెళ్ళగా, దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి పెద్ద మొత్తంలో నగదు, బంగారం అపహరణకు గురైనట్టు శుక్రవారం కుటుంబసభ్యులు గుర్తించారు. ఎస్ఐ గోపాలరావు వివరాల మేరకు గ్రామానికి చెందిన దేవిరెడ్డి సన్యాశిరావు మంగళవారం బంధువుల ఇంటికి, అక్కడినుంచి అనారోగ్య కారణాలతో తాళాలు వేసుకుని కుటుంబసభ్యులందరూ ఆసుపత్రికి వెళ్లారు. శుక్రవారం ఉదయం క్యాంపు నుంచి వచ్చిన సన్యాశిరావు ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటం గమనించి పోలీసు లను ఆశ్రయించాడు. ఇంటిలో బీరువాలో దాచుకున్న రూ.4.65 లక్షల నగదు, ఏడున్నర తులాల బంగారం చోరీకి గురైనట్టు సన్యాశి రావు గుర్తించారని పోలీసులు తెలిపారు. విజయనగరానికి చెందిన క్లూస్ టీం సంఘటనా స్థలాన్ని పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. పరిసర ప్రాంతాల్లో ఆనవాళ్లను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాలరావు తెలిపారు.

# జీటీ రోడ్డు కబ్జా





* రహదారి ఆక్రమించి షాపుల నిర్మాణం * కబ్జాదారులతో కొందరు నగరపాలకసంస్థ అధికారులు, సిబ్బంది కుమ్మక్కు * అధికారులపై సర్వత్రా విమర్శలు


**శ్రీకాకుళం క్రైం, మార్చి 21 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని జీటీ రోడ్డులో పాత అమరావతి హెూటల్ పక్కనే ఉన్న రోడ్డు కబ్జాకు గురైంది. ఈ రోడ్డు చిన్న సందులా ఉంటుంది. ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవన నిర్మాణదారులు ఆక్రమించేస్తున్నారు. దీనివల్ల ఈ రోడ్డు పూర్తిగా నామరూపాలు లేకుండా పోతోంది. ఈ రోడ్డులో పాదచారులు, ద్విచక్రవాహనచోదకులు రాకపోకలు చేసేవారు. ప్రస్తుతం ఈ రోడ్డు ఆక్రమణకు గురికావడంతో రాకపోకలు చేసేందుకు వీల్లేకుండా పోయింది. దీనిపై కొందరు నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. అయితే వారు భవన నిర్మాణదారులతో కుమ్మక్కు అవ్వడంతో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.




# మెడికల్ షాపులపై విజిలెన్స్ దాడులు

* మందుల దుకాణాల యాజమాన్యం కలకలం * కొన్ని చోట్ల సమాచారం తెలుసుకుని మూసివేత * మైనర్లకు నార్కోటిక్, సెడిటివ్ మందుల అమ్మకాలపై ఆరా * ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయాలపై విచారణ * జిల్లాలో నాలుగు షాపుల్లో కాలం చెల్లిన మందుల గుర్తింపు

శ్రీకాకుళం, మార్చి 21(వార్త): ఈగల్ టీమ్, విజిలెన్స్ ఎండ్ ఎన్ఫోర్స్మెంట్, లోకల్ పోలీస్, డ్రగ్స్ కంట్రోల్ టీమ్ శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో పలు మెడికల్ షాపులు, ఏజెన్సీలపై విస్తృతంగా దాడులు చేసింది. గతంలో ఎన్నడులేనివిధంగా ఇతర శాఖలను భాగస్వామ్యం చేసి దాడులు చేయడంతో మెడికల్ షాపులు నిర్వాహకులు బెంబేలెత్తిపోయారు. మెడికల్ షాపుల నిర్వాహకులు కొందరు షాపులను ముందస్తుగా మూసివేశారు. కొన్ని చోట్ల కాలం చెల్లిన మందులను గుర్తించగా మరికొన్ని చోట్ల వైద్యులు ఇచ్చే మందుల చీటి తో సంబంధం లేకుండా అమ్మకాలు చేస్తున్నట్టు ఈ తనిఖీల్లో వెల్లడైంది. వైద్యుల చీటీ లేకుండా సైకోట్రోఫిక్ ,ఆల్ప్రాజోలమ్ డ్రగ్స్‌ను విక్రయిస్తున్నట్టు ఈ బృందం గుర్తించింది. రాష్ట్ర వ్యాప్తంగా



ఔషధ దుకాణాలపై ఆపరేషన్ గరుడలో భాగంగా దాడులు నిర్వహిస్తున్నామని డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎన్.యుగంధర్ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ గరుడలో భాగంగా పై అధికారుల ఆదేశాలమేరకు పోలీస్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఈగల్ డిపార్ట్మెంట్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్తంగా శుక్రవారం ఒకేసారి నాలుగు చోట్ల తనిఖీలు నిర్వహించామన్నారు. పలాస, పాతపట్నం, హిరమండలంలోని పలు షాపులలో తనిఖీలు చేశామన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పలాస, మార్చి 21(వార్త):** ఆదివారం ఉదయం 09:00 గం.ల నుండి మధ్యాహ్నం 04.00 గం.ల వరకు 11కేవీ చినబాడాం ఫీడర్ మీద వేసవి దృష్ట్యా ఆర్డిఎస్ఎస్ స్కీం లో కొత్త విద్యుత్ స్తంబాలు వేయుట కొరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, కావున పెంటిబద్ర , జయారంచంద్రపురం, పద్మ నాభపురం, పాత జాతీయ రోడ్డు, తాలభద్ర నీలా పురం, నర్సిపురం, రైల్వేగేట్ డౌన్,పెసరపాడు, చినబాడాం అంతరకుడ్డ రాజపురం, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగును అని పలాస డివిజన్ , విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి యజ్ఞేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్‌గా ఎంజీఆర్

**-తనను గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే**

**పాతపట్నం, మార్చి 21(వార్త):** ఏపీ అసెంబ్లీలో అత్యంత కీలకమైనటువంటి ప్రివిలేజ్ కమిటీలో సభ్యులుగా పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావును స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నియమించారు వెనుకబడిన నియోజకవర్గమే కాకుండా బీసీ సామాజిక వర్గానికి చెందిన తనను గుర్తించి కీలకమైనటువంటి ప్రివిలేజ్ కమిటీలో స్థానం కల్పించినందుకు గౌరవ స్పీకర్ తో పాటు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్‌బాబుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియ జేశారు. ప్రివిలేజ్ కమిటీలో ఎమ్మెల్యేకు స్థానం కల్పించడంతో పాతపట్నం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





# పలు పాఠశాలలను పరిశీలించిన ఎంఈవో

**మందస, మార్చి 21(వార్త):** మందస మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు మందస మండలంలో పర్యటించారు. ఇటీవల జిల్లాస్థాయిలో జరిగిన క్విజ్ టాలెంట్ టెస్ట్ లో మందస మండలంలోని టి.గంగువాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 4, 5వ తరగతులు చదువుతున్న నందిగాం జోషిత్, ప్రజ్వలత, కోడ గౌరిలు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. వీరిని ఎంఈఓ లక్ష్మణరావు టి.గంగువాడ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, అభినందించారు. అనంతరం పలు విద్యా, అభ్యసన అంశాలను పరిశీలించారు. క్విజ్ టాలెంట్ టెస్ట్ లో జిల్లాస్థాయిలో ప్రతిభచాటినందుకుగాను ఉపాధ్యాయులు నందిగాం అశోక్ కుమార్, పిచ్చుక జయలక్ష్మిలకు, సత్తా చాటిన విద్యార్థులను మందస మండల విద్యాశాఖ తరపున అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులు ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. కాగా, గిరిజన ప్రాంతమైన సాబకోటలో గల ఒడియా మీడియం పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయిని ప్రియాంక మహారణ కృషిని అభినందించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, గ్రామంలో ఒడియా మాతృ భాష కాగా, అంగన్వాడీ కేంద్రం తెలుగులో ఉండడంతో ఆయన అశ్చర్యం వ్యక్తం చేసి, ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్టు తెలిపారు.



# వనాలతోనే వన్య ప్రాణుల సంరక్షణ

**పలాస, మార్చి 21(వార్త):** ప్రపంచ అటవీ దినోత్సవం, పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకొని. బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జాతీయ హరితదళ క్లబ్, జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతరించి పోతున్న జీవుల ఛాయా చిత్ర ప్రదర్శన చేసి వాటి ప్రాధాన్యతను విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ పిచుకలు వలే ప్రకృతిలో ప్రతీ ప్రాణికి ఒక్కో విశిష్టత ఉంటుందని, ఇవి పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయన్నారు. వాటి సంరక్షణ ద్వారా వన్య ప్రాణు లను జీవవైవిధ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎస్వీ. రమణారావు, ఎన్జీసీ క్లస్టర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగగా, ఉపాధ్యాయ సిబ్బంది. ఈశ్వర రావు, రమేష్, సుధా కుమారి, పద్మ, చంద్ర శేఖర్, యామిని, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, లక్ష్మి భాయి, విష్ణాచారి, జనార్ధన, రవితేజ పాల్గొన్నారు.






## పోషకాహారంపై అంగన్‌వాడీలకు శిక్షణ

**ఇచ్ఛాపురం, మార్చి 21(వార్త):** అంగన్వాడీ కార్యకర్తలు కు శిక్షణ కార్యక్రమం రెండువ రోజు ఇచ్చారు. ఇచ్ఛాపురం ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలోగల ఇచ్ఛాపురం మండలం, కవిటి మండలం, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ లో గల 257 అంగన్వాడి కార్యకర్తలకు ఈరోజు శిక్షణలో భాగముగా నవజాత శిశు సంరక్షణ, గర్భస్థ శిశు సంరక్షణ, లోప పోషణకు గురైన పిల్లల సంరక్షణ (పోషకాహార పునరావాస కేంద్రం శ్రీకాకుళం లో తీవ్ర లోపపోషణ గల పిల్లలను తప్పని సరిగా చేర్చాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలు లకు సూచనలు ఇచ్చారు. సమతుల ఆహారం గూర్చి శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి , సూపర్వైజర్స్ బి.సుజాత,.నీలవేణి, పల్లవి, .పుష్పలత, లక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంఎల్ఏ శిరీష ప్రజాదర్బార్

**మందస, మార్చి 21(వార్త):** మందస మండలంలోని బాలిగాం జంక్షన్ లో ఉన్న నరేష్ ఫంక్షన్ హాల్ లో పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించను న్నారు. సాయంత్రం 4గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో మీ సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించబడతాయని ఎంఎల్ఏ కార్యాల యం నుంచి సమాచారాన్ని విడుదల చేశారు. కుటుంబ సాధికార సారథులు నియామకంపై కూడా చర్చిస్తారు. కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని నిర్వాహకులు కోరారు.



## జంగిల్ క్లియరెన్స్ పనులు



**ఇచ్ఛాపురం, మార్చి 21(వార్త):** జరడా రోడ్డు జగన్నాథ పురం జంక్షన్ లో జంగిల్ కిరెన్సు పనులు చేపట్టారు.ఇటీవలి ప్రమాదాలు జరుగుతుండడం తో రూరల్ ఎస్ ఐ శ్రీనివాసరావు పర్యవేక్షణ లో పనులు చేపట్టారు.

## నర్సింగ్ ప్రవేశపరీక్షకు జెమ్స్‌లో శిక్షణ

**శ్రీకాకుళం, మార్చి 21(వార్త):** బీఎస్సీ నర్సింగ్ ప్రవేశ పరీక్షకు జెమ్స్‌లో శిక్షణ ఇస్తున్నట్టు బొల్లినేని మెడ్‌స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో సాధించిన ర్యాంకు ఆధారంగానే ఈ ఏడాది నుంచి నర్సింగ్‌లో ప్రవేశాలు కల్పించాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు వచ్చే నెలలో యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేయనుందన్నారు. ఈ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకుల సాధన కోసం అనుభవజ్ఞులైన అధ్యాపకులతో జెమ్స్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ శిక్షణకు ఇంటర్ బైపీసీ చదివిన విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి వివరాలకు 7680945357, 9121999654 లేదా రాగోలులో గల జెమ్స్ ప్రాంగణంలోని తమ సంస్థ నందు సంప్రదించాలని ఆయన సూచించారు.

## శక్తి యాప్‌పై అవగాహన

**ఇచ్ఛాపురం, మార్చి 21(వార్త):** మండపల్లి లో శక్తి యాప్ పై రూరల్ ఎస్ ఐ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి మొబైల్ లో ఈ యాప్ ఉండాలని మహిళ ల రక్షణ కు దోహదం పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాళ్ళ గోపి, పిట్ట మామయ్య, లక్ష్మీ, కృష్ణ, వి అర్ ఓ నీలంబరి,చరణ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546